కాంగ్రెస్ పాలనలో రైతుల అరిగోస

- రేవంత్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్
- 'ఖని'లో రైతు నిరసన దీక్ష

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర రైతాంగం దిక్కుతోచని స్థితిలో అరిగోస పడుతున్నదని రామగుండం మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని కార్యాలయంలో జరిగిన రైతు నిరసన దీక్ష చేపట్టిన చందర్ ఈ సందర్భంగా మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రైతు కంటి నిండా నిద్రపోయేవాడని, రాష్ట్రంలో ధాన్యపు రాసులు, జలసిరులు విలసిల్లాయన్నారు. పదేళ్ల పాటు కేసీఆర్ సంక్షేమ పాలనను కొనసాగించారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ చూసినా ఎండిన పంట పొలాలు, ఇంకిన బోరుబావులతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. సాగునీరు, నాణ్యమైన కరెంటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొని రోడ్డుపై ధర్నాలు చేస్తున్నట్లు తెలిపారు. పచ్చి అబద్ధాలు, మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంట పొలాలకు నష్టాన్ని అంచనా వేసి రైతులకు రూ.25వేల మేరకు నష్టపరిహారం అందజేయాలన్నారు. ప్రకటించిన రూ.500 బోనస్‌ను చెల్లించి, రైతు రుణ మాఫీ, రైతుబంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతులకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ఉద్యమం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పీటీ స్వామి, కౌశికహరి, గోపు ఐలయ్య, మురళీధర్‌రావు, కార్పొరేటర్లు పెంట రాజేశ్, కన్నూరి సతీశ్‌కుమార్, కుమ్మరి శ్రీనివాస్, ముదాం శ్రీనివాస్, క్రిష్ణవేణి, కవిత సరోజని, జంగంపల్లి సరోజని, అయిత శివకుమార్, రమణారెడ్డి, బాదె అంజలి, జడ్పీటీసీ ఆముల నారాయణ, మట్ట లక్ష్మీ, నాయకులు మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, పల్లి రమేశ్, జేవి రాజు, అచ్చె వేణు, మెతుకు దేవరాజ్, నారాయణదాసు మారుతి, చల్లగురుగుల మొగిళి, కాల్వ శ్రీనివాస్, జక్కుల తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

రైతు నిరసన దీక్షలో మాజీ ఎమ్మెల్యే చందర్, బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి : బీఆర్ఎస్ కార్యాలయంలో రైతు నిరసన దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు

నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లి నియోజక వర్గ కేంద్రంలో రైతు నిరసన దీక్ష
- రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్

పెద్దపల్లి, ఏప్రిల్ 6: నమ్మి ఓటేసిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రైతన్నలకు మద్దతు ధరపై క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం పెద్దపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులతో కలిసి దాసరి మనోహర్‌రెడ్డి రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికచ్చే సమయంలో ఎండుతున్నదని ఆందోళన చెందుతున్న అన్నదాతకు ఆర్థిక చేయూతనందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వరి ధాన్యం పంట క్వింటాలుకు మద్దతు ధర కంటే రూ.500 బోనస్‌గా చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25,000 నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయాలన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదని పెద్దలు చెప్పిన మాటలు అక్షరాల నిజం చేసింది కాంగ్రెస్ సర్కారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రైతు ముఖంలో ఆనందం ఆవిరైపోయిందని, సాగునీళ్లు, నాణ్యమైన కరెంట్, పంట పెట్టుబడి అందక రైతన్నలు కన్నీళ్లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్లు సమర్థవంతంగా పాలించి కరువు ఛాయలను దగ్గరకు రానియ్య లేదని కానీ రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతగాక, 100 రోజుల్లో రాష్ట్రమంతా కరువు విలయతాండవం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నదని. పదేండ్ల కిందటి కరువు మళ్లీ ఇప్పుడు పునరావృతం అయిందన్నారు. గత ప్రభుత్వంపై బురద జల్లాలనే అనాలోచిత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టులోని నీళ్లను కిందికి వదిలి రైతాంగాన్ని రేవంత్ సర్కార్ తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. పంట పొలాలకు సాగునీరందించడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. నీళ్లు వస్తాయని నమ్మి ఎకరానికి రూ.20-30 వేల పెట్టుబడి పెట్టిన పొలాలు ఎండిపోవడంతో రైతులు గుండెలు బాదుకుంటున్నారన్నారు. ఎండిన పంటలకు నష్టపరిహారం, క్వింటాల్‌కు బోనస్ రూ.500 ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్ర భుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కా ర్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీలు బండారి స్రవంతి శ్రీనివాస్, నూనే టి సంపత్, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, ఓదెల, సుల్తానాబాద్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఐరెడ్డి వెంకట్‌రెడ్డి, పురం ప్రేమ్ చందర్ రావు, పెద్దపల్లి పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి సందీప్ రా వు, మహిళా నాయకులు దాసరి ఉష, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పాల్గొన్నారు.

పంటలు ఎండి రైతులు చస్తుంటే..
ఐపీఎల్ మ్యాచ్‌లు చూస్తారా..?

- రైతులను నిండా ముంచాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యం
- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

దీక్షలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, ఏప్రిల్ 6: రాష్ట్రంలో రైతులంతా సాగునీరు లేక ఎండిన పొలాలను చూసి గుండెలవిసేలా విలపిస్తుంటే.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఐపీఎల్ మ్యాచ్‌లు చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు అది చేస్తా, ఇది చేస్తామంటూ ప్రగల్భాలు పలికిన రేవంత్‌రెడ్డి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, ప్రజల సమస్యలను గాలికి వదిలేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కనీసం వారి కష్టాలను పట్టించుకోకుండా ఐపీఎల్ మ్యాచ్‌లు అంటూ తిరగడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేశారన్నారు. రైతులకు ఉచితంగా 24గంటల విద్యుత్, సరిపడా సాగు నీరు అందించారన్నారు. వ్యవసాయమంటే జంకే పరిస్థితుల్లో ఉన్న రైతులకు కేసీఆర్ వ్యవసాయ రంగంలో చేపట్టిన విప్లవాత్మక మార్పులు వ్యవసాయాన్ని ఓ పండుగలా మార్చాయన్నారు. ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులకు మళ్లీ పాత కష్టాలు మొదలయ్యాయన్నారు. యాసంగి పంటలు చివరి దశకు చేరుతున్నా నేటికీ పెట్టుబడి సాయం రైతులకు అందలేదన్నారు. సాగునీరందక ఎండినపొలాలను చూసి రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మళ్లీ తెలంగాణలో వ్యవసాయం దండుగ అనే స్థితికి కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిందన్నారు. రైతుల కష్టాలను చూసి తట్టుకోలేని కేసీఆర్ నీటి విడుదల చేయాలని పర్యటనలు చేస్తేనే నీరు విడుదల చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం సుమలత శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, పూదరి సత్యనారాయణగౌడ్, కాయితి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, కనవేన శ్రీనివాస్, పెగడ శ్రీనివాస్, బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, మాచిడి రాజుగౌడ్, మ్యాదరబోయిన లత కుమార్, శ్రీనివాస్‌రావు, మబ్బు ఓదెమ్మ, గీతాభాయ్, అత్తె చంద్రమౌళి, కిషన్‌రెడ్డి, ముత్తయ్య, రవీందర్, గట్టయ్య పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సీఐకి మాజీ ఎమ్మెల్యే చందర్ వినతి

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 6: బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో రైతు నిరసన దీక్ష కోసం ఏర్పాటు చేసిన పార్టీ ఫ్లెక్సీని చింపి, కూలర్లను చిందరవందరగా పడేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం నియోకవర్గ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని వన్‌టౌన్ సీఐకి కోరుకంటి చందర్ ఫిర్యాదు చేశారు. శనివారం జరుగనున్న రైతు నిరసన దీక్షను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి స్టేజీతోపాటు టెంట్ వేసి దానికి బ్యాక్‌గ్రౌండ్‌లో వేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. అలాగే ఏర్పాటు చేసుకున్న కూలర్లను చిందరవందరగా పడేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడింది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులుగా అనుమానం వ్యక్తం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు మాదాసు రాంమూర్తి, దొమ్మెటి వాసు, కొలిపాక శ్రీనివాస్‌రెడ్డి, నారాయణదాసు మారుతి, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ ఉన్నారు.

సీఐకి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్, బీఆర్ఎస్ నాయకులు

జీడీకే-11 గనిలో సింగరేణి డైరెక్టర్ తనిఖీ

గోదావరిఖని, ఏప్రిల్ 6 : సింగరేణి ఆర్జీ-1 జీడీకే-11వ గనిని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. గని ఏజెంట్ కార్యాలయం వద్ద వివిధ సీమ్‌ల ప్యానల్, గని ప్లాన్‌లను పరిశీలించారు. గని ఉత్పత్తి, ఉత్పాదకత, గనిలో తీసుకుంటున్న రక్షణ చర్యల గురించి వివరించారు. అనంతరం గనిలోని 3 సీమ్ కంటిన్యూయస్ మైనర్-2 సెక్షన్‌ను తనిఖీ చేసి తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జీఎం సేఫ్టీ గుప్తా, గని ఏజెంట్ శ్రీనివాస్, ఏఎస్‌వో బైద్య, ఇన్‌చార్జి మేనేజర్ ఎం మల్లేశం, ఇంజినీర్ రాందాస్, హనుమాండులు, ఇంజినీర్ రాకేశ్ తదితరులు ఉన్నారు.

గనిలోకి దిగుతున్న సంస్థ డైరెక్టర్

తాగునీటి సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పెద్దపల్లి, ఏప్రిల్6: కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని డీపీవో అశాలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో తాగునీటి సరఫరా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో తాగునీటిపై నిరంతరం పర్యవేక్షించేందుకు డీపీవో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. తాగునీటి సరఫరా సమస్యలపై 9000963292 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలియజేయాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

PASSPORT LOST

★Guguloth Gangadhar S/o. Ramulu, 5-131, Thukya Thanda, Chinthamani Thanda, Rudrangi Mandal, Rajanna Sircilla Dist. My passport No. X6020003 Lost by Travelling from Rudrangi to Metpally. If any found please call 93912 84906.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కాటేసిన కరెంట్

- విద్యుదాఘాతంతో ఇద్దరి దుర్మరణం

సుల్తానాబాద్‌రూరల్,/ఎలిగేడు ఏప్రిల్ 6: కరెంట్ షాక్‌తో ఇద్దరు దుర్మరణం చెందారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని మియాపూర్‌కు చెందిన యువకుడు, ఎలిగేడు మండలం శివపల్లికి చెందిన ఓ మహిళ విద్యుదాఘాతంతో మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్‌కు చెందిన దొడ్ల రాజయ్య-లక్ష్మి దంపతుల కొడుకు గంగాధర్(27) శనివారం గ్రామానికి వచ్చిన వ్యాన్ డ్రైవర్‌కు సైడ్ చూపిస్తున్నాడు. ఈ క్రమంలో వ్యాన్‌కు కరెంట్ వైర్లు తగలడంతో వ్యాన్‌ను అంటుకొని ఉన్న గంగాధర్ కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఘటనాస్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా చెట్టంత కొడుకు మరణంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. మరో ఘటనలో ఎలిగేడు మండలం శివపల్లికి చెందిన గద్దె కీర్తి(31) శుక్రవారం రాత్రి బాత్‌రూంకు వెళ్లి కరెంట్‌షాక్‌కు గురై మరణించింది. ఆమెకు భర్త స్వాగత్, 15 రోజుల పాప, తల్లిదండ్రులు పరమేశ్వరి, వెంకటేశం ఉన్నారు. కీర్తి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శనివారం సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

పురుగు మందుల పిచికారీలో జాగ్రత్తలపై అవగాహన

ఓదెల, ఏప్రిల్ 6: మడక గ్రామంలో రైతులకు పురుగు మందు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం అవగాహన కల్పించారు. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ బీసీఐ వారి ఆర్థిక సహకారంతో కేశపూర్ ఉత్పత్తిదారుల సంస్థ (కేఎఫ్‌పీసీఎల్) ఆధ్వర్యంలో రైతులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు హ్యాండ్ గ్లౌజ్‌లు, మాస్కులు, ఆప్రాన్, హెల్మెట్, షూస్ ధరించాలని కోరారు. ఇక్కడ బీసీఐ ఫీల్డ్ ఫెసిలిటేటర్ అరుణ, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

ఎండలో జాగ్రత్తలు పాటించాలి

పెద్దపల్లి, ఏప్రిల్ 6: ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటికి రాకూడదని, ఉదయం 11 నుంచి 4 గంటల మధ్య లో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. ఆశ, ఎఎన్ఎంల వద్ద, అంగన్ వాడీల్లో ఓఆర్ఎస్ ద్రావణం, పీహెచ్‌సీల్లో ఓఆర్ఎస్ ద్రావణం, ఐవీ ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచామని తెలిపారు.

పోలింగ్‌కు సన్నద్ధం కావాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 6 : భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 1050 మంది పోలింగ్ అధికారులకు ఏప్రిల్ 2, 4, 6వ తేదీల్లో మూడు రోజులపాటు పోలింగ్ నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లతో అవసరమైన శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో మనం వందసార్లు ఎన్నికల విధులు నిర్వహించినప్పటికీ అప్రమత్తంగానే ఉండాలన్నారు. మే 13న జరిగే పోలింగ్‌ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంఈవో సురేందర్, అధికారులు ఉన్నారు.

పెద్దపల్లి కమాన్: మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

టాస్క్ భవనానికి కార్పొరేట్ లుక్

పెద్దపల్లి, ఏప్రిల్ 6: టాస్క్ భవనానికి కార్పొరేట్ లుక్ వచ్చేలా ఆధునీకరించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం పెద్దపల్లిలోని టాస్క్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టాస్క్ భవవాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దాలని, శాస్త్రవేత్తలు, ఔత్సాహికులకు సంబంధించిన స్ఫూర్తిదాయకమైన పెయింటింగ్స్ వేయించాలని అధికారులకు సూచించారు. కాంపౌండ్ వాల్ లోపల గార్డెనింగ్, టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 16 రీడింగ్ రూంల నుంచి విద్యార్థులను టాస్క్ కేంద్రానికి అనుసంధానించేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రతి రీడింగ్ రూమ్ నుంచి కనీసం 20 మంది విద్యార్థులను గుర్తించి వారికి టాస్క్ ద్వారా బ్యాచ్‌ల వారీగా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగాప్రసాద్, పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఏ నరసింహచారి, అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కమాన్‌పూర్, ఏప్రిల్ 6 : మండలంలో సెర్ప్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో హనుమా నాయక్ శనివారం ప్రారంభించారు. ముల్కలపల్లి, కమాన్‌పూర్, పేరపల్లిలో సెర్ప్ ఆధ్వర్యంలో అలాగే పీఏసీఎస్ ఆధ్వర్యంలో జూలపల్లి, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలనుప్రారంభించారు. కార్యకమంలో తహసీల్దార్ అరిఫొద్దీన్, ఆర్ఐ సముదాన్, ఏపీఎం శైలజాశాంతి, పీఏసీఎస్ సెక్రెటరీ తిమ్మరాజు సంతోష్‌తోపాటు రైతులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో

జూలపల్లి, ఏప్రిల్ 6 : కాచాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రవి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఏపీఎం సుధాకర్, సీసీ తమ్మడవేని మల్లేశం, స్వశక్తి మహిళలు, రైతులు పాల్గొన్నారు.

ధర్మారం, ఏప్రిల్ 6: ధర్మారం మండలం రచ్చపల్లిలో శనివారం స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సెర్ప్ ఏపీఎం దేవరకొండ తులసీమాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని కోరారు. గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సీఏలు, స్వశక్తి సంఘాల సభ్యులు, సెర్ప్ సీసీ పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై సీఐ సమావేశం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 6: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులను వివరించారు. అనంతరం మార్చిలో ఉత్తమ విధులు నిర్వహించిన సిబ్బందికి నగదు రివార్డును అందజేశారు. ఇక్కడ సీఐ2 రవీందర్, ఎస్ఐలున్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 6: పెద్దపల్లి మండలం రాఘవాపూర్ బస్టాండ్ సమీపంలో శనివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందగా, ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి, స్థానికుల కథనం ప్రకారం, పాలకుర్తి మండలం కొత్తపల్లికి చెందిన కట్కూరి రాజ్‌కుమార్, సోదరుడు శ్రీనివాస్‌తోకలిసి రామగిరి మండలంలోని వారి బంధువుల ఇంటికి దశదిన కర్మకు వెళ్లి వస్తున్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ బస్టాండ్ దాటాక గౌరెడ్డిపేటకు వెళ్లే మార్గం శివారులో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని వేగంగా ఢీకొట్టారు. కట్కూరి శ్రీనివాస్‌కు తీవ్రగాయాలు కాగా ఆయన వెనుక కూర్చున్న కట్కూరి రాజ్‌కుమార్(26) వాహనంపై నుంచి ఎగిరిపడడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు గాయపడ్డ వారిని పెద్దపల్లి దవాఖానకు తరలిస్తుండగా రాజ్‌కుమార్ మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్ఐ స్వామి తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రాజ్‌కుమార్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కేజీబీవీలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ

ధర్మారం, ఏప్రిల్ 15: ధర్మారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' ని ఎన్నుకున్నారు. పాఠశాల ప్రత్యేకాధికారి పీ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా స్థానిక స్వశక్తి సంఘాల ఝాన్సీ లక్ష్మి గ్రూపు అధ్యక్షురాలు గుర్రం మంగ, కన్వీనర్‌గా పాఠశాల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, తరగతికి ముగ్గురు చొప్పున విద్యార్థుల తల్లులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కమిటీ సభ్యులు

నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి

కోల్‌సిటీ, ఏప్రిల్6 : నాటి కాంగ్రెస్ ప్ర భుత్వ హయాంలో రోడ్డున పడిన సింగరేణి కార్మికుడు అమరుడు పుట్ట నారాయణ కుటుంబాన్